



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 19 మే 2025 పేజీలు 8


# అక్రమ వెంచర్లకు అడ్డాగా.. ఇర్విన్ రెవెన్యూ శివారు

- స్థానిక అధికారుల పట్టింపులేనితనంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి- కోట్లు గడిస్తున్న రియల్టర్లు
- ఎలాంటి కన్వర్షన్, డిటిసిపి, జి.పికి 10% స్థలం మోర్టిగేజ్ , 15% సుంకం చెల్లింపు తదితర నిబంధనలకు తిలోదకాలు
- వ్యవసాయభూముల్లో రియల్టర్లు గుంటల చొప్పున గుట్టుగా ప్లాట్ల విక్రయాలు
- వెరసి గ్రామపంచాయతికి, ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల గండి
- పట్టించుకోని పంచాయతి కార్యదర్శి, మండల అధికారుల తీరుపై స్థానికుల్లో అనుమానాలు
- జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇర్విన్ శివారులో రియల్టర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటున్న స్థానికులు



ప్రభుత్వాసుపత్రి పక్కన ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్‌లో హద్దురాళ్ళు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 18): అధిలించేవాడు అసమర్ధుడైతే.. కుంటి గుర్రం కూడ సకిలించి వెక్కిరిస్తుందన్న చందంగా మాడ్గుల మండలం ఇర్విన్ రెవెన్యూ శివారులో గ్రామపంచాయతి కార్యదర్శి, మండల అధికారుల ఉదాసీనత, పర్యవేక్షణ లేమి మూలంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే పచ్చని పంటపొలాలు ప్లాట్లుగా మారుతూ అధికారుల పనితీరును వెక్కిరిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకునేందుకు సంబంధితశాఖలకు నిర్ణీత రుసుముతో దరకాస్తు చేసు కోవాలి, తదనంతరం డిటిసిపి అను మతులు పొంది వెంచర్ ఏర్పాటుచేసే భూమిలో 10శాతం భూమిని గ్రామపంచాయతి పేరిట రిజిస్ట్రి చేయడమే కాకుండ 15శాతం సుంకాన్ని జి.పికి చెల్లించాల్సి ఉంటుంది. మిగతా 2లో

# చిన్నారి నృత్యం అద్భుతం

## స్వర్ణగిరిలో అబ్బురపరిచిన నాట్య మయూరి హన్విత రెడ్డి



కొందుర్గు మేజర్ న్యూస్( మే 18) భారతదేశం కళలకు.. కళాకారులకు పుట్టినిల్లు. వేలమంది వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసి తన్మయం చెందిచడమే కళ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.. అలాంటి పాత్రలు పోషించడానికి ప్రేక్షకులను అలరించడానికి వయస్సు ముఖ్యం కాదంటూ చిన్నారి అన్విత రెడ్డి తన నాట్యంతో అలరిస్తూ వస్తుంది. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన మంగన్న గారి రాజశేఖర్ రెడ్డి మంగాన్న గారి అనూష ల ముద్దుల కుమార్తె హన్విత రెడ్డి ప్రస్తుతం షాద్నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్లో 3వ తరగతి చదువుతూనే వర్షా కల్చరల్ అకాడమీ షాద్ నగర్ లో నాట్యం నేర్చుకుంటుంది. స్వర్ణ గిరి దేవాలయంలో జరిగిన శ్రీ మయూరి నాటక కళాస్థాపన శ్రీ శ్రీనివాస నృత్య నీరాజనం 2025 లో భాగంగా తన నృత్య ప్రదర్శన నాతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.



చిన్నారి మంగన్న గారి హన్విత రెడ్డి నాట్యం పై ఉన్న ఆసక్తితో తల్లిదండ్రులు చేసిన కృషికి ఫలితంగా హన్విత రెడ్డి అవార్డులు పొందుతూ వస్తుంది. చిన్న వయసులో నాట్యంలోని కదలి కలను అవలీలగా చేస్తూ అభిన యిస్తుంటే..అందరూ చప్పట్లతో అభినందనలు తెలిపారు. చిన్నారి మంగాన్న గారి హన్విత రెడ్డిని పాఠశాల యాజమాన్యం, నాట్య మండలి బృందం ప్రత్యేకంగా, గ్రామస్తులు అభినంది అభినందించారు.

# కులాంతర వివాహాలకు ప్రోత్సాహం

-బోయినపల్లిలో బాండ్‌ల పంపిణీ చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,18): మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహ బాండ్‌లు అందజేశారు. ఎస్‌సి డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క జంటకు రూ.2.50 లక్షల విలువైన బ్యాంకు బాండ్‌లను పంపిణీ చేశారు. **లబ్ధిదారులు: అఖిల్-హరిప్రియ, బంగారి-అనూష, శరత్ కుమార్-మీనా.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...**"కులాంతర వివాహాలు సమాజంలో మార్పుకు నిదర్శనం. ఇటువంటి జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, వారి భవిష్యత్‌కు తోడ్పడేలా ఉంటుంది. సమానత్వం బలపడేందుకు ఇలాంటి పథకాలు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీ. తులసి కృష్ణ (అసిస్టెంట్ ఎస్‌సి డెవలప్మెంట్ ఆఫీసర్-ఎఫ్ఏసీ, మేడ్చల్), ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బార్‌దాన్ అందక ... తూకాలు కాక...

- మార్కెట్కు తరలిస్తున్న ధాన్యం బస్తాలు
- ధర తక్కువైనా ఇబ్బందులు లేదంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



పెద్దేముల్‌లో ఆర బెట్టిన ధాన్యంను ధారూర్ మార్కెట్‌కు తరలిస్తున్న రైతులు



డీసీఎంఎస్ ద్వార మార్కెట్‌కు వడ్లను విక్రయాలకు తీసుకెళుతున్న రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 18): ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను విక్రయించేందుకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. వివరాలు 3లో

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం

★బిజెపి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు లతోపాటు అందెల హాజరయ్యారు ★లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు







బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18): శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగారంగ వైభవంగా నిర్వహించిన లింగమయ్య జాతరకు పోటెత్తిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన లింగమయ్య స్వామి ఆలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, అంజి రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి గారి సతీమణి గంగాపురం కావ్య కిషన్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లతోపాటు స్థానిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి లింగస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా శాలువలతో సత్కరించారు. విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవం హాజరవడం ఆనందంగా ఉందని కొనియాడారు. పార్టీలకతీతంగా కుల వర్గాల కు అతీతంగా శ్రీశ్రీ లింగమయ్య గుట్టలో ప్రతిష్టాత్మకంగా పార్వతీ పరమేశ్వర్ లు కొలువై ఉండడం ఇక్కడి ప్రజలకు ఎంతో ఆనందకరమని అన్నారు. శ్రీ లింగాస్వామి ఆశీస్సులు యావత్ తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో మాజీ కార్పొరేటర్లు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లకు అడ్డాగా.. ఇర్విన్ రెవెన్యూ శివారు

**మొదటిపేజీ తరువాయి...** కాగా ఇర్విన్ కొత్త మండలం ఏర్పాటుకాబోతుందన్న ప్రచారంతో ఈ గ్రామ శివారులో గతకొంత కాలంగా కొందరు రియల్ వ్యాపారులు ఎలాంటి కన్వర్షన్, డిటిసిపి, 10శాతం మోర్టిగేజ్, 15శాతం సుంకం తదితర నిబంధనలు బేఖాతరు చేస్తూ గ్రామానికి అనుకుని ఉన్న పంటపొలాలను యదేచ్ఛగా ప్లాట్లుగా మార్చి స్థానిక అధికారులకు ముడుపులు ముట్టజెప్పి కోట్ల రూపాయలు వెనుకేసుకుంటుండగా ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల ఆదాయం గండిపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గతంలో ఏర్పాటుచేసిన వెంచర్లో ఇప్పటికే సగం మేర ఇండ్ల నిర్మాణాలు చేసుకోగా ఇర్విన్ ప్రధాన కూడలి నుండి దిల్‌వార్‌ఖాన్‌పల్లి వెళ్ళే రహదారిలో గ్రామాన్ని ఆనుకొని ఎలాంటి అనుమతులు పొందకుండనే కొందరు రియాల్టర్లు గుంటల చొప్పున హద్దులు పాతించి ప్లాట్ల విక్రయాలు జరిపారు.ఈ విషయాన్ని సూర్యతో పాటు వివిధ దినపత్రికలు వెలుగులోకి తేవడంతో అప్పట్లో అధికారులు అయిష్టంగానే సదరు వెంచర్‌లోని హద్దురాళ్ళు తొలగింపజేశారు. ఇదిలా ఉండగా తాజాగా ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ఆనుకొని గిరికొత్తపల్లి ప్రధాన రహదారి పక్కన సర్వే నెంబర్ 460లోని ఎకరా పైచిలుకు భూమిలో కొందరు రియాల్టర్లు దర్జాగా గుంటల చొప్పున హద్దురాళ్ళు పాతి యదేచ్ఛగా ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నా స్థానిక పంచాయతి కార్యదర్శి పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వెంచర్ ఏర్పాటుచేసిన రియాల్టర్లు ఇప్పటికే సగానికి పైగా ప్లాట్లు విక్రయించి మండల రెవెన్యూ కార్యాలయంలో కొనుగోలు చేసినవారి పేరిట రిజిస్ట్రీ చేసినట్లు, మరికొన్ని రిజిస్ట్రీ చేయడానికి సిద్ధంగా వున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఇర్విన్ రెవెన్యూ శివారులో ప్రభుత్వ నిబంధనలను భేఖాతరు చేస్తూ గ్రామపంచాయతికి, ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయల గండికొడుతూ కోట్లు గడిస్తున్న రియాల్టర్లపై కఠినచర్యలు చేపట్టి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపాలని ఇర్విన్ గ్రామపంచాయతి ప్రజలు కోరుతున్నారు. ఇర్విన్‌లో అక్రమ వెంచర్‌పై పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డిని శనివారం మేజర్‌న్యూస్ వివరణ కోరగా తాను సెలవుపై ఉన్నట్లు, సోమవారం రోజున వెంచర్ స్థలాన్ని సందర్శించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన హద్దురాళ్ళు తొలగింపజేయడం జరుగుతుందని తెలిపారు.

# మారుతి నగర్, జమ్మిగడ్డ - కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం

కాప్రా, మేజర్ న్యూస్ :కాప్రా డివిజన్ పరిధిలోని మారుతి నగర్, జమ్మిగడ్డ కాలనీలో కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ ఆదివారం సాయంత్రం కాలనీలోని సాయిబాబా గుడిలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ఈ కమిటీ 2025%-%2027 వరకు పని చేయనుంది.

కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ ఇదే..!

గౌరవ అధ్యక్షులుగా రాధాకృష్ణ,రవి, నరసింహారెడ్డి, మల్లేష్ గౌడ్, హరిబాబు, సలహాదారులుగా ఆంజనే యులు,భాస్కరరావు, లక్ష్మీదేవి, బోడయ్య, అధ్యక్షుడుగా చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఖాసీంవలి, శిరీష రెడ్డి,మచ్చ ఏకనాథ్, జనరల్ సెక్రటరీగా సుధాకర్, జాయింట్ సెక్రటరీగా దేవేంద ర్ రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శాన్, ట్రెజరర్ గా వెంకటేశ్వర రాజు, ఎగ్జిక్యూటివ్ సభ్య లుగా సుభాన్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, సందీప్, నాయబ్ రసూల్, నరేందర్ రెడ్డి, పీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

కాలనీ అభివృద్ధికి సమిష్టిగా పని చేస్తాం

ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ శాన్ మాట్లాడుతూ...

"కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామన్నారు. పారదర్శకంగా కమిటీని నడుపుతాం. శుభ్రత, భద్రత, రోడ్లు, డ్రైనేజీ, వెలుగులపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజల అభిప్రాయాలతో ముందుకెళ్తాం" అని చెప్పారు.



కాలనీ అభివృద్ధి అనేది అందరి కల. సభ్యుల సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. మన కాలనీలో మనమే మార్పుకు నాంది పలకాలి. మంచి మార్పు కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. ఇది కేవలం కమిటీ బాధ్యత మాత్రమే కాదు, మన అందరి కలసి నడవాల్సిన ప్రయాణం. ప్రణాళికాబద్ధంగా ఫండ్స్ సేకరించాలి, సభ్యుల సంఖ్య పెంచాలి. కాలనీ అభివృద్ధికి ఇది మరింత మేలు చేస్తుందన్నారు. మన కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే18 ): ఆమనగల్లు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భగవాన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తో పాటు, పలువురు కాంగ్రెస్ నాయకులు భగవాన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రామచంద్రారెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, బాబా, సురేందర్ రెడ్డి, జగన్ గ్రామస్తులు, తదితరులున్నారు.

# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డికి ఘన నివాళులు



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి సంతాప సభ ఆదివారం కుషాయిగూడ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో జరిగింది. సంతాప సభకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు సాయిబాబా యాదవ్, దేవేందర్ గౌడ్, అశోక్ గౌడ్, బాబుగౌడ్, అవినాష్ గౌడ్, సత్యనారాయణ, తిలక్, బబ్లు, వెంకటేష్, రఘుగౌడ్, సారా కృష్ణ, భీమ్ రాజ్, అశోక్ చారి ,గణేష్ ముదిరాజ్, వరదర రాజ్, అంజి , రహీమ్ మరియు హమాలీ సంఘం సోదరులు హజరై బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడు తూ...దివంగత రాజిరెడ్డి అకుంఠిత కృషి వల్లనే ఈ రోజు ఈ మార్కెట్ ఇక్కడ ఉందని , ఆరోజు వారు మా అందరి కోసం స్థలం కేటాయించారని తెలిపారు. ఇలాంటి ఎన్నో సేవలు చేసిన రాజి రెడ్డికి దేవుడు స్వర్గ ప్రాప్తిరస్తు కల్పించాలని కోరారు. వారికి సంతాప సూచకంగా నేడు హోల్ సేల్ కూరగాయల మార్కెట్ బంద్ పాటిస్తున్నామని తెలిపారు.

## హైదరాబాద్‌లో గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ కొత్త కార్యాలయ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ గూడ్స్ కంపెనీ గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ హైదరాబాద్‌లో తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించింది. జాంబాగ్ రోడ్డులోని కొఠారి ల్యాండ్‌మార్క్ భవనంలో ఐదు అంతస్తులకు విస్తరించిన ఈ కార్యాలయాన్ని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయం 70,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు కాగా, ఇందులో ఆధునిక కార్యాలయ స్థలాలు, గిడ్డంగులు, ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం షోరూమ్ ఉన్నాయి. ఈ షోరూమ్‌లో మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ పరికరాలు, విద్యుత్ ఆదా చేసే ఎల్‌ఈడి లైట్లు, ఫ్యాన్‌లు, మ్యూజిక్ ప్లేయర్లను ప్రదర్శిస్తున్నారు. వినియోగదారులకు అనుభూతిని అందించేందుకు ఆధునికంగా ఈ షోరూమ్‌ను తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా గోల్డ్‌మెడల్ డైరెక్టర్ ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశ విద్యుత్ రంగంలో గోల్డ్‌మెడల్ విశ్వసనీయతను చాటుకుంటోంది. హైదరాబాద్‌లో కార్యాలయం ఏర్పాటు చేయడం మా కల. ఇది మాకు గర్వకారణం. కొత్త కార్యాలయం సంస్థ అభివృద్ధికి మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు. అంతేకాక, చందన్‌వెల్లిలో 10 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సిపివిసి తయారీ కేంద్రం ఏర్పాటుకు గోల్డ్‌మెడల్ శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మద్దతు కల్పిస్తోంది.

# బార్‌దాన్ అందక... తుకాలు కాక...

- మార్కెట్కు తరలిస్తున్న ధాన్యం బస్తాలు
- ధర తక్కువైనా ఇబ్బందులు లేదంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



పెద్దేముల్‌లో ఆర బెట్టిన ధాన్యంను ధారూర్ మార్కెట్‌కు తరలిస్తున్న రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 18)ః ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను విక్రయించేందుకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. ప్రభుత్వం గ్రామాలల్లో కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన పూర్తి స్థాయిల్లో బార్‌దాన్ లేక ... సమయానికి లారీలు రాక ... అనుకున్న సమయంలో తుకాలు కాక వరి రైతులకు దిక్కులేక రైతులు పండించిన పంటను ఫ్రైవేట్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.200 నుండి రూ.300లు తక్కువ వచ్చిన ఏలాంటి షరతులు లేకుండా విక్రయాలు చేసుకుంటు న్నామని రైతులు అంటున్నారు. గతంలో ప్రభుత్వం తాండూరు డీసీఎంఎస్, ఐకేపీ, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ద్వార రైతులు పండించిన ధాన్యంను కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సమయానికి తుకాలు జరిగేది. ప్రస్తుతం కేవలం తాండూరు డీసీఎంఎస్ ద్వార ధాన్యం కోనుగోలు చేయడంతో సమయానికి తుకాలు కాక , బార్ అందక కష్టాలు తప్పడం లేదని జనగాం, పెద్దేముల్, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. చేతికి వచ్చిన పంటలను విక్రయాలు చేసి అప్పులు తీర్చుకుందామని కోనుగోలు కేంద్రాలకు వెళితే అధికారుల అలసత్వం , నిర్వాహకుల నిర్లక్ష్యంతో ఆయా కేంద్రాల వద్ద కర్షకులు నీరసించి పోతున్నారు.రెయింబగల్లు కాపాల కాస్తు దిగాలు చెందుతున్నారు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు పిర్యాదులు చేసిన తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. కనీసం రెవెన్యూ, వ్యవసాయ అధికారులు కూడ తమ గోడు పట్టించుకోవడం లేదని అంటున్నారు.

గతంలో సుమారు ఆరు నుండి ఏడు వరకు మండలంలో కోనుగోలు కేంద్రాలు ఉండగా ప్రస్తుతం రెండు మూడు కేంద్రాలతో ఇబ్బందులు తప్పడం లేదని మండి పడుతున్నారు. దానికి తోడు ప్రతి నిత్యం అడప దడప వర్షాలు పడటంతో కోను గోలు కేంద్రాల వద్ద పూర్తి స్థాయిల్లో వసతులు లేక మార్కెట్‌కు దాన్యంను విక్రయాలు చేయవలసి వస్తుందని పలువురు రైతులు అంటున్నారు. ఇంతకు పెద్దేముల్ మండలానికి కోనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ ఎవరు, వారు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం కోనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం విక్రయాలు చేయడానికి వచ్చిన రైతులకు తాడ్‌పాన్‌లు అందచేస్తున్నామని ఉన్నతాధికారులు చెప్పడం తప్ప అది మండలంలో ఎక్కడ అమలు కావడం లేదని, తాడ్‌పాన్‌లను రైతులు అద్దెకు తీసుకోచ్చి కాలం గడుపుతున్నామని జనగాం, మంబాపూర్, మన్‌సాన్‌పల్లి, పెద్దేముల్, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. అంతేగాకుండా ప్రతి కోనుగోలు సెంటర్‌లో ఓ సంచికి 42 కిలోల వేయింగ్ చేస్తున్నారని రైతులు అంటున్నారు. వాస్తవానికి ఓ సంచికి 40.800 కిలో గ్రాముల వేయింగ్ చేయాలని అధికారులు చెబుతున్నారు. కాని పెద్దేముల్ మండలంలో అది ఎక్కడ అమలు కావడం లేదని రైతులు అంటున్నారు.

### ★ఏటా ఇదే కాష్టలు ...

ప్రతి ఏటా వరి పంటలు సాగు చేసిన రైతులకు కష్టాలు తప్పడం లేదు.

కోనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం చేసిన సమయంలో పాలకులు, అధికారులు రైతులకు అన్ని వసతులు కల్పించాలి, సరైన సమయంలో రైతులకు బార్‌దాన్ అందచేయాలి, తుకాలు ఇబ్బందులు లేకుండా చేయాలని పాలకుల హామీలు ఎక్కడ అమలు కావడం లేదని రైతులు అంటున్నారు. వరి పంటలు సాగుచేయడం ఓ వంతు అయితే , వాటికి విక్రయాలు చేయడం మరో వంతు అవుతుందని రైతులు అంటున్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పెద్దేముల్ మండలంలో కోనుగోలు కేంద్రాలు పెంచడంతో పాటు రైతులకు సకాలంలో బార్‌దాన్, తుకాలు చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.



డీసీఎంఎస్ ద్వార మార్కెట్‌కు వడ్లను విక్రయాలకు తీసుకెళుతున్న రైతులు

## రైతులకు ఇబ్బందులు లేకుండా చుడాలి... శ్రీనివాస్ - రైతు దుగ్గాపూర్



వరి పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా చుడాలి. వరి కోతల సమయంలో రైతులకు బార్‌దాన్ (సంచులు) అందచేయాలి. సరైన సమయంలో తుకాలు చేస్తే రైతులు వరి పంటల సాగుపై ఆసక్తి చుపుతారు. ప్రభుత్వం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప రైతులకు సమయానికి బార్‌దాన్ ఇవ్వక పోతే, తుకాలు చేయక పోతే రైతులు పండించిన వరి పంటను మార్కెట్‌లో విక్రయాలు చేయవలసి వస్తుంది.ప్రతి ఏటా రైతులు ఇబ్బందులు పడుతున్నా, సంబందిత అధికారులు, ప్రభుత్వం సమస్యలు తీర్చడం లేదు.

## ధారుర్‌లో విక్రయాలు చేస్తున్నాం... బ్యాగరి నర్సప్ప - రైతు పెద్దేముల్



సుమారు మూడేళ్ల నుండి వరి పంటను ధారూర్ మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు చేయాలంటే సమ యానికి తుకాలు కావడం లేదు. బార్‌దాన్‌కు కూడ అందడం లేదు. దారూర్ మార్కెట్ వాల్లు రైతుల ఇండ్ల వద్దకు బార్‌దాన్ అందచేస్తున్నా రు. సమయానికి తుకాలు చేసి, వారం రోజు ల్లో డబ్బులు ఇస్తున్నారు. మార్కెట్ కంటే పది రుపాయలు తక్కువ వచ్చిన సకాలంలో పండి ంచిన పంటలను విక్రయాలు చేస్తున్నాం. ప్రభుత్వం కోనుగోలు కేంద్రాల సెంటర్‌లను పెంచాలి. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది.

## గాజీపూర్‌లో కేంద్రం ఏర్పాటు చేయాలి... ప్రకాష్‌రెడ్డి - రైతు గాజీపూర్



పెద్దేముల్ మండల గాజీపూర్‌లో రైతులు వరి పంటను అధికంగా సాగుచేస్తునందున ప్రభుత్వం కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. ఈ విషయాన్ని ప్రతి ఏటా సంబందిత అధికారులకు విన్న వించిన లాభం లేదు. కోనుగోలు కేంద్రం లేక ప్రతి ఏటా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి కోనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలి. వరి పంటకు అనువైన నేలలు ఉండటంతో రైతులు వరి పంట సాగుపై ఆసక్తి చుపుతున్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా మద్దతు ధర పెంచడంతో సాగు విస్థిర్ణం కూడ ఘనంగా పెరుగుతుంది.

# శ్రీ శ్రీ శ్రీ లింగస్వామి... భక్తుల విశ్వాసానికి ప్రతీక

▶▶ భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించాలి ▶▶ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వైభవం ▶▶ మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి







సి ఎం బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, ఎం ఎం సి బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, పార్టీలకతీతంగా మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18): లింగమయ్య గుట్టలో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజల్లో భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ సమీపంలో నున్న లింగమయ్య గుట్టలో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడని పార్టీలకతీతంగా కురువ సంఘం సభ్యులందరూ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ లింగస్వామి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.స్వామివారి దర్శనంతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధిపై ఆమె ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి మరింత మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియజేశారు. శ్రీ శ్రీ లింగస్వామి పై భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న లింగమయ్య గుట్ట లో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు అని చెప్పారు. అనంతరం పూజలు పూర్తయినక ఆమె స్థానికులతో మాట్లాడారు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కురుమ సభ్యులు బి

# శ్రీ లింగస్వామి... శ్రీ బీరప్ప కళ్యాణానికి కేఎల్ఆర్‌కు ఆహ్వానం

▶▶ కే.ఎల్.ఆర్‌కు యాదవ సంఘాలు, స్థానిక కాంగ్రెస్ నాయకులతోపాటు కలిసి ఆహ్వాన పత్రిక అందజేత




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18): నాదర్గుల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ లింగమయ్య బోనాలు శ్రీ లింగాస్వామి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి అతిథిగా కే ఎల్ ఆర్ ను ఆహ్వానించిన సంఘం సభ్యులతో కాంగ్రెస్ నాయకులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ సమీపంలోనున్న శ్రీశ్రీ లింగస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి యాదవ సంఘాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవం శ్రీలింగస్వామి.. బీరప్ప స్వాముల కళ్యాణానికి ఆహ్వానం అందటం సంతోషమన్నారు. వేలాదిమంది వచ్చే లింగస్వామి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులు, పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వీలైతే ప్రభుత్వ ప్రతినిధిగా కాంగ్రెస్ నాయకులను లింగమయ్య గుట్టకు తీసుకొస్తానని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కాంగ్రెస్ నాయకులు కురుమ యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



కందుకూరు, మేజర్‌న్యూ ( మే 18): కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో గ్రామ బొడ్రాయి( నాభిశిల), ఎల్లమ్మ తల్లి విగ్రహం, ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి, ఎల్లమ్మ, శివ, రామ, అంజనేయ దేవాలయ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆదివారం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితుల మత్రోచ్ఛరణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆడపడుచులు బిందెలతో నీరు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కార్యక్రమంలో గ్రామస్తులు ఆనేగౌని దామోదర్ గౌడ్, ఆనేగౌని పాండు గౌడ్, బుక్క వెంకట్‌రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, వత్తుల శ్రీనివాస్, ఆర్.సాలయ్య, మంగలి మల్లయ్య, పాపగల్ల రాములు, మంగలి చంద్రపాల్, పాపగల్ల వెంకటేష్, పాపగల్ల మహేష్, అల్వాల శేఖర్, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలుకి పలువురు నేతల నివాళులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే18)ఆమనగల్లు పట్టణ మాజీ వార్డు సభ్యులు వసుపుల సాయిలు మాతృమూర్తి మైసమ్మ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు, పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు మైసమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఖాదర్ ఖాద్రి, చంద్రయ్య, తదితరులు ఉన్నారు

# ప్రజలకు విద్యుత్ అందించడంలో కార్మికుల పాత్ర కీలకం

★ తెలంగాణ విద్యుత్ కందుకూరు డివిజన్ నూతన బాడి ఎన్నిక



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 18): విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ కార్మికుల శ్రమ ఎంతో కీలకమని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జయపాల్ నాయక్, సెక్రటరీ యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి సమక్షంలో కందుకూరు డివిజన్ విద్యుత్ నూతన భాడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ గా విస్లావత్ తావు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామవత్ దన్ సింగ్ నాయక్, జనరల్ సెక్రటరీగా కేసరి, అడిషనల్ సెక్రటరీ యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జైన్ సెక్రటరీ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, ఫైనాన్షియల్ సెక్రెటరీ మహేందర్ ని విద్యుత్ ఎస్ సి, ఎస్ టి అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించి, కందుకూరు డివిజన్ బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో హాజరైన కందుకూర్ డివిజన్ విద్యుత్ బాడీ, షాద్నగర్ డివిజన్ బాడీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాటైన కందుకూరు డివిజన్ భాడి విద్యుత్ కార్మికుల శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో కార్మికులకు ఏలాంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించడానికి తమ యొక్క విధిని సక్రమంగా నిర్వహిస్తూ, కార్మికుల సమస్యపై పోరాడుతూ, తోటి కార్మికుల రక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కొన్ని సబ్ స్టేషన్ లో ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారని, కాబట్టి వాటి సమస్యను కూడా మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సమావేశంలో వారు తెలిపారు.

# వివాహ వేడుకకు హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 18) : ఆమనగల్ పట్టణానికి చెందిన భిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈర్లపల్లి రవికుమార్, సోదరుడు ప్రవీణ్ వివాహంఆదివారం పట్టణంలోని వెంకట నరసింహ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు ఇ వివాహానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట గుమ్మకొండ రాజు , సుభాష్, అమర్నాథ్, శేఖర్, శివ, లక్ష్మణ్, ఖలీమ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తుది దశలో యువ వికాసం ఎంపిక



జాబితా సిద్ధం చేస్తున్న అధికారులు

- జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 66,590 మంది అభ్యర్థులు
- జిల్లాకు 24,634 యూనిట్ల మంజూరు
- ఇంచార్జి మంత్రి అప్రూవల్‌తో జూన్ 2న ప్రొసీడింగ్స్ జారీ..!

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,18):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల తుది జాబితా రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమౌతోంది.. మరో రెండు, మూడు రోజుల్లో తుది జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, కలెక్టర్ ఆధ్వర్యంలో యావత్ అధికార యంత్రాంగం పూర్తిగా దానిపైనే దృష్టి సారించింది.

**66,590 మంది నిరుద్యోగుల దరఖాస్తులు:**

రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లా వ్యాప్తంగా 66,590 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎస్సీలు - 16,203, ఎస్టీలు - 2,196, బీసీలు - 33,676, ఈబీసీలు - 3,999, మైనారిటీలు - 9,775, క్రిస్టియన్ మైనారిటీలు - 739 మంది ఉన్నారు.

**లక్ష్యం - 24,634 యూనిట్లు:**

ప్రభుత్వ లక్ష్యంగా మేడ్చల్ జిల్లాకు 24,634 యూనిట్లను మంజూరు చేసింది. వాటిలో ఎస్సీలకు - 6,208, ఎస్టీలకు - 1,594, బీసీలకు - 7,799, ఈబీసీలకు - 5,618, మైనారిటీలకు - 3,415 యూనిట్లు కేటాయించనుంది.

**రుణాల విడుదలపై బ్యాంక్ కార్డు:**

పథకాన్ని బ్యాంకుల రుణాలతో ముడిపెట్టి అమలు చేయనున్న ప్రభుత్వం, లబ్ధిదారుల సిబిల్ స్కోరు ఆధారంగా రుణాలను విడుదల చేయనుంది. బ్యాంకుల అభిప్రాయంతోనే లబ్ధిదారులు రుణం పొందే అవకాశం ఉండడంతో సందిగ్ధత నెలకొంది.

**అధికారులతో వరుస సమీక్షలు:**

కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ రాధికా గుప్త ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో పాటు బ్యాంకర్లు, మునిసిపల్, మండల అభివృద్ధి అధికారులు పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. మండలాల వారీగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, పరిశీలకులుగా జిల్లా అధికారులను నియమించారు.

**ప్రొసీడింగ్స్‌కు మంత్రి ఆమోదం అనంతరం జారీ:**

తుది జాబితాను అధికారులు కలెక్టర్‌కు నివేదించగా, మంత్రి ఆమోదానంతరం ప్రొసీడింగ్స్ విడుదల చేయనున్నట్లు సమాచారం.

**యూనిట్ల నిర్వహణపై శిక్షణ:**

ఎంపికైన అభ్యర్థులకు యూనిట్ల నిర్వహణపై శిక్షణ ఇచ్చి, అనంతరం గ్రౌండింగ్ ప్రారంభించనున్నారు. మంజూరైన నిధుల వినియోగాన్ని మండల స్థాయి అధికారులు పర్యవేక్షించనున్నారు.

### మల్కాజిగిరి పీహెచ్సీ దంత విభాగం

# ప్రగతిపథంలో...

- రోడ్డు ప్రమాద బాధితుడికి విజయవంతమైన చికిత్స
- ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర్ సీ.ఉమా గౌరీ



దంత శస్త్ర చికిత్స చేస్తున్న డా.పి.వినోద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,18):** జిల్లాలోని మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని దంత చికిత్సా విభాగం ప్రతిరోజూ అభివృద్ధి చెందుతోంది. ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.

ఆదివారం రోజు 27 ఏళ్ల యువకుడు కార్తిక్ రోడ్డుప్రమాదం కారణంగా ఎగువ దవడకు తీవ్రంగా గాయపడ్డాడు. మల్కాజిగిరి పీహెచ్సీలో దంత నిపుణుడు డా. పి. వినోద్ ఆధ్వర్యంలో పోస్ట్ కోర్ క్రౌన్ పిన్ ఫిక్సేషన్ నిర్వహించారు. అదేసమయంలో బాధితుడి ఎడమపై భాగంలోని లేటరల్ ఇన్సైజర్ పంటికి విజయవంతంగా రూట్ కెనాల్ చికిత్స చేయడంతో అతను త్వరితంగా కోలుకుంటున్నాడు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ
అధికారిణి డా.ఉమా గౌరీ

**ఈ సందర్భంగా వైద్యాధికారి డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ..**

"మల్కాజిగిరి పీహెచ్సీలో అత్యాధునిక సాంకేతికతతో నిర్వహిస్తున్న దంత చికిత్సలు ప్రభుత్వ రంగ వైద్యంలో నూతన ప్రమాణాలు నెలకొల్పుతున్నాయి. డా. వినోద్ నైపుణ్యం, సేవాభావం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోంది" అని కొనియాడారు.

ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేటు ఆసుపత్రులకే పరిమితమవకుండా ప్రభుత్వ రంగంలోనూ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఆమె సూచించారు.

### పార్టీ కార్యకర్తల కుటుంబానికి

# అండగా ఉంటాం


**డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**



ఆర్థిక సహాయం అందిస్తున్న డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18):** పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మిద్దె అంజయ్య అనారోగ్యంతో మరణించడంతో స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియ నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆనందం, నర్సింలు, చంద్రయ్య, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ సంఘాల నాయకులు




ఎస్ఐని సన్మానిస్తున్న సంఘ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18):** కుల్కచర్ల మండల ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ ను వివిధ సంఘాల నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడు తుప్పలి ఆనంద్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, మండల దళిత యువశక్తి యువజన సంఘం కోశాధికారి శివ్వని చుక్కయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగాళ్ల వెంకటయ్య, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, జిల్లా స్వేరో ఉపాధ్యక్షులు సాల్విడ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణం రాజు



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 18):** కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన బాయి కాడి శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణం రాజు ఆదివారం కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రహస్య మిత్రుల స్నేహం తోనే దళిత రిజర్వేషన్ల అంశం కోర్టుకు

# చెన్నయ్య వెనుక మందకృష్ణ హస్తం

## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి ఆరోపణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణకు వ్యతిరేకంగా హైకోర్టులో చెన్నయ్య వేసిన కేసు వెనక మందకృష్ణ మాదిగ హస్తం ఉంది అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ తో వర్గీకరణ అమలు చేస్తున్న తరుణంలో , ఐదు శాతం కూడా లేని మాల సామాజిక వర్గానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తుందన్నారు. కానీ మాదిగల రిజర్వేషన్ను ఓర్వలేని మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఎస్సీ వర్గీకరణ అమలుపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో కేసు వేయడం వెనక కృష్ణ మాదిగ హస్తం ఉంది అని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా చెన్నయ్య , మందకృష్ణ మాదిగ లు రహస్య మిత్రులని గత మూడు దశాబ్దాల కాలంలో చాలా సందర్భాల్లో నిరూపితమైందని వెల్లడించారు. మందకృష్ణ మాదిగ డబ్బులు ఇచ్చి చెన్నయ్య ను వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం చేయించేవారని అన్నారు. ఇప్పుడు కూడా హైకోర్టులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయడం వెనక మందకృష్ణ మాదిగ హస్తం ఉందని పిడమర్తి రవి చెప్పారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు రేవంత్ రెడ్డి వెంట ఉన్న మాదిగలను ఓర్వలేని కృష్ణ మాదిగ ఈ పని చేశారని వెల్లడించారు. భవిష్యత్తు తెలంగాణలో బిజెపి బలోపేతం కోసం, వర్గీకరణ సమస్య పరిష్కరించకుండ ఉంటే దానితో పబ్బం గడపడమే కృష్ణ మాదిగ లక్ష్యం అని పిడమర్తి రవి అన్నారు. ఆయన ఎన్ని కుట్రలు చేసిన వాటిని తిప్పికొడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతారని అన్నారు. తెలంగాణలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో వివేక్ వెంకటస్వామికి వారి కుమారునికి ఆహ్వానం అందరి కారణంగా మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఇది మనువాద అహంకారం అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మరి అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అడ్డుకోవడం కూడా మనువాదం మే అవుతుందని అన్నారు. మనువాదాన్ని పెంచిపోషించేది ఎవరో ప్రజలే చెబుతారని అన్నారు. జూన్ ఒకటవ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుందని పిడమర్తి రవి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి సురేష్, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మాదిగ విద్యార్థి జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, మాదిగ జేఏసీ నాయకులు పిడమర్తి రాంబాబు, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ బి కాలనీలో... కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హొటల్ ప్రారంభం

## శుచి, శుభ్రతే వ్యాపారానికి మనుగడ : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: నాణ్యత,శుచి, శుభ్రతే హొటల్ వ్యాపారానికి మనుగడ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం హెచ్ బి కాలనీ కృష్ణానగర్ లో కె ఎస్ ఎన్ అయ్యంగార్ భవన్ హొటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హొటల్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. శుచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని అందజేస్తే హొటల్ వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా హొటల్ నిర్వాహకులు కె ఎస్ నారాయణ, ఎన్ కృష్ణ కుమార్, కే గోవింద్ నారాయన్, సుకన్య మాట్లాడుతూ... తమ హొటల్ ద్వారా కార్పొరేట్ స్థాయిలో 20వేల మందికి శాకాహార భోజనాలను క్యాటరింగ్ చేయగలమ న్నారు. హైదరాబాద్ నగరంలో 2011లో తమ హొటల్ ప్రారంభమైనట్లు చెప్పారు. కృష్ణానగర్‌లో కొత్తగా ప్రారంభించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలను త్వరలో



తెరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంత్, సంతోష్, వర్మ, కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున ఎండిన చెట్టు..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పూర్తిగా ఎండిన చెట్టు వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి తొలగించాలిని బిజెపి సీనియర్ నాయకులు, ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్ మల్లేష్ తెలిపారు. ఆదివారం ఆయన హిమాయత్ నగర్ డివిజన్లోని హైదర్గూడా, డీమార్ట్ కు ఎదురుగా ట్రాన్స్ఫారం కి అతి సమీపంలో ఉన్న చెట్టును పరిశీలించారు. చెట్టు ఇప్పటికే ఒరిగి, కరెంటు స్తంభం సపోర్ట్ తో నిలిచి ఉన్నట్లు తెలిపారు. జరగబోయే ప్రమాదాన్ని నివారించేందుకు అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఒకపక్క ఓల్డ్ ఎమ్మెల్యే కోటర్స్, ఎదురుగా డీమార్ట్, మరోపక్క ఫెర్నాండెజ్ ప్రైవేట్ ఆసుపత్రి ఉన్నందున నిరంతరం రద్దీగా ఉంటుందన్నారు. అధికారులు కండ్లు తెరవని పక్షంలో వాహనాలు, పాదాచారులు, రోగులు వంటి ఎవరికైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు మేల్కొని ప్రమాదం జరగకముందే ఎండిన చెట్టును తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్




ప్రమాదకర స్థితిలో చెట్టు ఎండిపోయి ఉన్న ఎవరికి కనిపించకపోవడం శోచనీయం. ప్రైవేటు వ్యాపారుల దుకాణాల ముందు ఉన్న చెట్లను తక్షణమే తొలగించే అధికారులు ఇటువంటి ప్రజా ప్రయోజన పనులను ఎందుకు చేయరు. ఇటువంటి చెట్లు డివిజన్లో చాలా ఉన్నాయి, వాటన్నిటిని గుర్తించి వెంటనే తొలగించాలి. కొన్ని మార్లు పరిస్థితి తీవ్రతను అధికారులకు తెలిపిన స్పందించడం లేదు. అధికారులు స్వప్రయోజనాలను వదిలి ప్రజల కోసం పనిచేయాలి. ఈ చెట్లను వెంటనే తొలగించకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం తామే తొలగిస్తాం . వీలుకాని పక్షంలో ప్రజల భద్రత కోసం సంబంధిత కార్యాలయం ముందు ధర్నా చేపడతాం.

## జయదర్శినిలో మంచినీటి సరఫరా ప్రారంభించిన ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్ న్యూస్ః కొంపల్లి మున్సిపాలిటీ పరిధి "జయదర్శిని ఎంక్లేవ్"లో ఆదివారం నూతనంగా ఏర్పాటుచేసిన మంచి నీటి సరఫరాను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జయదర్శిని ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీలో మిగిలిపోయి ఉన్న అన్నీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. 2023లో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని తాను మొదలు పెట్టింది ఇక్కడి నుండే అని, మీ అందరూ తనను నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జయదర్శిని ఎన్‌క్లేవ్ నందు మంచి నీటి కటకట సమస్య తీవ్రంగా ఉండేదని, ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారమైందని, మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు తమ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్నా రెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలు మరువ లేనివి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువ లేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని,రాజిరెడ్డి చిత్రపటాని కి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు నడవాలన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, మాజి మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## రథోత్సవం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ వెంకటేశ్వర స్వామి చిక్కడపల్లి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.శ్రీవారి శృంగార రథోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది.

# నూతన వధువరులను
## ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

**తాండూరు మేజర్ న్యూస్(మే 18):**
తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన వివాహ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు నేతలు, తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని, జీపీర్, ఎంపీటీ,సల్లగార్డెన్, ఏఆర్,వెంకోబ, వినాయక, తదితర పక్షన్ హాల్స్‌లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే ఇటీవలనే వివాహం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నేత వికాస్ జ్యోషి నివాసానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వాదించారు.అన్నీ పెండ్లి వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే నూతన జంటలను ఆశీర్వాదించారు.
ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురళీ కృష్ణ గౌడ్, బాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి నర్సిములు,బంటు వేణుగోపాల్, నర్సిరెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**యాలాల్ మేజర్ న్యూస్: (మే 18)**
అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు ర్యాలపేట నగేష్ యాదవ్ వివాహము యాలాల్ మండలం అచ్యుతాపూర్ గ్రామానికి చెందిన గాయత్రితో జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ వివాహానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిఎసిఎస్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమృతప్ప,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, చెన్నారం శివకుమార్,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి పటేల్, కొడంగల్ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్,పూర్ర వెంకటయ్య,యాలాల సంఘం నాయకుడు చెన్నారం లక్ష్మణ చారి,నర్సిరెడ్డి ర్యాలపేట మహిపాల్ వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే
## కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

- అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదు
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18)**
ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రైతు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని అసత్య ప్రచారాలు రైతులు నమ్మరాదని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొందరు వ్యక్తులు కావాలనే కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులను తప్పుదోవ చేస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమలింగం, బిమ్ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి
## విరాళం అందజేత



విరాళం అందిస్తున్న దాత

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 18)**
చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి చేవెళ్ల వాస్తవ్యులు అత్తెల్లి శేఖర్ రెడ్డి రూ.లక్ష 11వేలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన అత్తెల్లి శేఖర్ రెడ్డి కుటుంబానికి మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నస్వామిని వేడుకున్నారు. అనంతరం విరాళం అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టేకులపల్లి శ్రీనివాస్, దండు సత్తి, గుత్తి నర్సింహులు, పల్గుట్ట బాలయ్య, గణేష్, టేకులపల్లి మల్లేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశంను పరామర్శించిన ఎమ్మెల్యే


**యాలాల్ మేజర్ న్యూస్:(మే 18)** మండలం అగ్గనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,వేరేశం తండ్రి మరణించడంతో, ఈ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



# శ్రీ శివ్వంపేట పోచమ్మ - మైసమ్మ బోనాల ఉత్సవాలు

- అమ్మవార్లను నూతన వస్త్రాలతో సుందరంగా అలంకరించిన ఆలయ పూజారి పాలకుర్తి శివప్రసాద్
- ఆనవాయితీ ప్రకారం గ్రామంలో మొట్టమొదటి బోనం సమర్పించిన వైశ్యులు
- కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 18) :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామంలో మూడు సంవత్సరాలకు ఒక్కసారి వైభవంగా నిర్వహించే శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా. ఆలయ పూజారి పాలకుర్తి శివప్రసాద్ అమ్మవార్లను నూతన వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. ఆనవాయితీ ప్రకారం గ్రామంలోని వైశ్యులు అమ్మవారికి మొదటి బోనం సమర్పించారు. మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి కుటుంబ సభ్యులతో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంభం వెంకట్ రాజ్ తనయుడు కంభం అంజన్ రాజ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున శ్రీ శివ్వంపేట పోచమ్మ- మైసమ్మ దుర్గమ్మ, ముత్యాలమ్మలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోలాహాలంతో ఆలయ పరిసరాలల్లో సందడి నెలకొంది.



కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి



# గుర్తుతెలియని దుండగుల చేతిలో స్వయంభూ శివాలయ హుండీ ధ్వంసం



దుండగులు ధ్వంసం చేసిన స్వయంభూ శివాలయ హుండీ

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 18): మాడ్గుల గ్రామ పంచాయతి పరిధిలోని పెద్దమాడ్గుల సమీపంలో ఉన్న స్వయంభూ శివాలయ గర్భగుడి, హుండీని ఈనెల 17న అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయ గర్భగుడి, హుండీ ధ్వంసమైనట్లు గుర్తించిన స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఆదివారం ఉదయం రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, గ్రామస్థులు, ఆలయకమిటి సభ్యులు కల్లు భూపాల్‌రెడ్డి, కల్లు ముత్యపురెడ్డి, ఇటికాల రవీందర్‌రెడ్డి బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి, విజయ్‌లతో కలిసి ఆలయాన్ని సందర్శించి స్వామివారి గర్భగుడి, హుండీ ధ్వంసంపై మాడ్గుల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మారెడ్డి వివరించారు. అదే విధంగా స్వయంభూ శివాలయ గర్భగుడితో పాటు ఆలయ హుండీని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు అందిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.



హుండీ ధ్వంసం వివరాలు తెలుసుకుంటున్న ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మారెడ్డి

# ఈటల చేతుల మీదుగా... గాయత్రి, సోనీకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కీసర,మేజర్ న్యూస్(మే,18):**

నాగారం మునిసిపల్ పరిధిలోని గాయత్రి, సోనీ కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదివారం చెక్కుల రూపంలో స్వయంగా అందజేశారు.

**ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ..**

"ప్రజల కష్టాల్లో ప్రభుత్వం భాగస్వామిగా నిలవాలి. బాధిత కుటుంబాలకు ఇది కొంతమేర ఊరట కలిగిస్తుందని భావిస్తున్నాం. అణగారిన వర్గాలకు ప్రతి సమస్యలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, అవసరమైనంత ఆర్థిక సాయం అందించేందుకు కట్టుబడి ఉండడం సంతోష కరమని" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లింగస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తీగల కృష్ణారెడ్డి




లింగయ్య స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల.

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 18):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లింగమయ్య బోనాలు శ్రీ శ్రీ లింగస్వామి స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లింగస్వామి కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకోవడం చాలా ఆనందమని వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరూ పైన ఉండాలని ఆయన వేడుకున్నారు. విచ్చేసిన అతిధులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గడ్డన్నారం మార్కెట్ చైర్మన్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేందర్ రెడ్డి**



వేడుకల్లో పాల్గొన్న మహేందర్ రెడ్డి.

**తాండూరు మేజర్ న్యూస్ (మే 18):**
తాండూరు పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాళ్లలో ఆదివారం నాడు జరిగిన శుభ కార్యక్రమాలల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. టౌన్‌లోని వివిధ చోట్ల జరిగిన వేడుకల్లో పలువురు నేతలు,తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాలల్లో పాల్గొని బిజీబిజీగా గడిపారు. శుభకార్యక్రమాలకు చెందిన వారు మహేందర్ రెడ్డికి స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలల్లో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పిఆర్‌ఓ మళ్ళా రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు:కరణం పురుషోత్తం రావు,అజయ్ ప్రసాద్, రవీందర్, రఘు,భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటులో మూడు పాడి గేదెలు మృతి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 18): కందుకూరు మండలం రాచులూరు గ్రామానికి చెందిన నల్ల కలమ్మకు చెందిన పాడి గేదెలు ఆదివారం సాయంత్రం పిడుగు పాటుకు మూడు పాడి గేదెలు మృతి చెందాయి. దీంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పాడి సంపదగా ఉపాధి ఉండే గేదెలు పిడుగుపాటుతో గేదెలు కోల్పోవడంతో విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

